# సిద్ధాంతపరమైన ప్రశ్నలను ఎదుర్కొనుట

సంఘ నాయకులు ఎదుర్కొనే సమస్యలన్నిటిలో, సంఘంలో ఉండే సిద్ధాంతపరమైన అసమ్మతికంటే మించిన ఒత్తిడి ఏదీ ఉండదు. సిద్ధాంతపరమైన వ్యత్యాసాలు సహోదరత్వంలో చీలికలు తెస్తాయి; స్థానిక సంఘాలను బ్రద్దలు చేస్తాయి, కుటుంబాలను విడదీస్తాయి, హృదయాలను పగులగొట్టతాయి, సువార్తను అంగీకరించని సమాజాలను రూపొందిస్తాయి, ఆత్మలను నశింపజేస్తాయి. స్థానిక సంఘంలోనే సిద్ధాంతపరమైన ప్రశ్నలే తలఎత్తితే, ఏమిచేయగలుగుతాము?

మనం ముందుగా చెప్పినదానికి కొంచెం భిన్నంగా ఉన్నట్టు, మొదట్లో కన్పించినా, సిద్ధాంతపరమైన వివాదాల విషయంలో పెద్దలు స్థిరంగా వ్యవహరించాలి. కాపరులుగా పెద్దలు మందను నడిపించాలని, మందకువారు మాదిరులుగా ఉండి నెమ్మదిగా త్రోవచూపాలని, ఉద్దేశం కలిగించాలని, నడిచేలా చేయాలని ముందుగా నొక్కి చెప్పాం. సంఘసభ్యులు ఏకాభిప్రాయానికి వచ్చి శ్రేష్ఠమైన పథములో నడిచేలా జ్ఞానయుక్తంగా పెద్దలు వారికి సహాయంచేస్తారు. ఏదియెలాగున్నా, సంఘంలోని విశ్వాసపు ఏకాభిప్రాయాన్నిబట్టి కాక, అధికార పూర్వకమైన యాక్షన్ తీసికోవలసిన సమయం పెద్దలకు రావచ్చు! అది, సంఘంలోని కొందరు సత్యమునుండి తొలగిపోయి, అనేక మంది నశించిపోయేలా భిన్నమైన బోధచేసే సమయం!

అది సంభవించినప్పుడు కాపరియనే రూపకాలంకారం యింకా వర్తిస్తుంది. అప్పుడు గొర్రెలతో సాధువైన వైఖరి చూపిన కాపరి – లేఖనానుసారమైన చట్టబద్ధమైన నైతికమైన హద్దుల్లో నిలిచి తాను ఏమి చేయాలో అదే చేస్తాడు – అంటే, దేవుని మందను నశింపజేసే "క్రూరమైన తోడేళ్లను" అతడు పరాజితులనుగా చేస్తాడు (అపొ. 20:29, 30). తప్పిపోయిన గొర్రెను వెదకి దాని కనుగొనినప్పుడు తన భుజముల మీద మోసికొనివచ్చిన ఆ కాపరియే (లూకా. 15:4–6), తన గొర్రెలను ఆహారంగా చేసికొనడానికి వచ్చిన "సింహాన్ని," "ఎలుగుబంటిని" తన ఆయుదాన్ని ఉపయోగించి నశింపజేసిన దావీదువలె మారిపోతాడు (1 సమూ. 17:34–36). ఆహారం పెట్టడం, త్రోవచూపడం, వెదకడం, గొర్రెలను ఆదరించడం కాపరి పనియైయున్నట్టే, వాటిని భక్షించేవాటినుండి కాపాడడం కూడా కాపరి పనియై

యుంటుంది.

సిద్ధాంతపరమైన ప్రతి అసమ్మతి కఠినమైన చర్యకు దోహదంచేయదు. అది జరుగకూడని సమయాల్లో స్థానిక సంఘాలను సిద్ధాంతపరమైన వ్యత్యాసాలు చీల్చివేశాయి, విషాదకరమే అయినా యిది నిజం. అందువలన, సిద్ధాంతపరమైన సమస్యలు తలెత్తినప్పుడు, పెద్దలు జ్ఞానయుక్తంగా వ్యవహరించాలి. ప్రత్యేకించి, (1) సిద్ధాంత సంబంధమైన భిన్నాభిప్రాయాలు రాకుండేలా వారు బాధ్యతవహించాలి, (2) అవి తలఎత్తినప్పుడు తగినట్టుగా ఆ సమస్యలను పరిష్కరించాలి, అంటే, సిద్ధాంత సంబంధమైన సమస్యలు రాకుండా అరికట్టడం, అలాటి సమస్యలను పరిష్కరించడం అనే ఈ రెండు కార్యక్రమాలను చేపట్టడానికి వారు పిలువబడ్డారు.

## సిద్ధాంత సంబంధమైన సమస్యలను అరికట్టడం

సిద్ధాంతపరమైన సమస్యలకు సంబంధించి, "అతి శ్రేష్ఠమైన స్వస్థత, అరికట్టడమే." సిద్ధాంత సంబంధమైన సమస్యలను అరికట్టడానికి, స్థానిక సంఘపు నాయకులు అయిదు జాగ్రత్తలు తీసికోవాలి:

### క్షేమాభివృద్ధిని నొక్కి చెప్పాలి

అన్నిటికి పైగా, సంఘసభ్యులను బలపరచి (వారిమధ్య) సమాధానాన్ని పెంపొరజేసే సూత్రాలను సంఘనాయకులు ఎల్లవేళలా నొక్కి చెప్పుతూ ఉండాలి (రోమా 14:17, 19). ప్రేమించుటలో, సహాయం చేయుటలో, ఆత్మలను రక్షణలోనికి నడిపించుటలో విరామం లేకుండ ఉండే సంఘం, ప్రాముఖ్యం కాని విషయాలను గూర్చి మాట్లాడుకొనడానికి, ఆసక్తి చూపడానికి సమయం ఉండదు.

ఏ స్థానిక సంఘంలోనైనా అభిప్రాయ భేదాలు ఉండవచ్చు. అయినప్పటికి, ఏ స్థానిక సంఘంలోనైనా, బోధింపబడేవాటి విషయంలో 95 శాతం ఏకీభావం కలిగి యుంటారు. పైగా, మనస్సాక్షికి సంబంధించిన ఏసమస్యలేకుండగనే వారిలో దాదాపు ప్రతి ఒక్కరు అన్ని కార్యక్రమాల్లో పాలుపొందుతూ ఉంటారు. అప్పుడు ప్రశ్న అనేది కేవలం నొక్కి పలికే విషయాల మీదమాత్రమే ఉంటుంది; ఏకీభావంలేని కొన్ని ప్రశ్నలమీద ప్రాముఖ్యత నిస్తామా, లేక ఏకీభవించే అనేక సంగతులను నొక్కి చెప్పుతామా?

### సత్యానికి కట్టుబడియుండాలి

దేవుని వాక్యం యొక్క సత్యానికి సంఘనాయకులు కట్టుబడియుండాలి "హిత బోధ" చాల ప్రాముఖ్యం. "అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి" అనియు (మత్తయి 7:15), "సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" అనియు ప్రభువైనయేసు అన్నారు (యోహాను 8:32). పౌలు "దేవుని సంకల్పమంతయు" బోధించాడు (అపొ. 20:27). గలతీ. 1:6–9లో దేవునికి ఉన్నది ఒకే సువార్తయని పౌలు తేటపరిచాడు అది తప్ప మరియింకేదైనా సువార్తను చెరుపగోరిందే, అలాటి దానిని ప్రకటించినవాడు శాపగ్రస్తుడని అతడు స్థిరంగా చెప్పాడు. "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన సువార్త" ను గూర్చి యూదా తెలిపాడు (యూదా 3).

సువార్తను ప్రకటించుమని, హితబోధను గట్టిగా పట్టుకోవాలని, అబద్ధబోధకులనుండి తొలిగిపోవాలని, అవసరమైనప్పుడు వారి తప్పుడు బోధలను ఖండించాలని తీతు, తిమోతీల పత్రికలు విస్తరించి చెప్పాయి (1 తిమోతి 1:3–7; 4:1–6; 6:3–5; 2 తిమోతి 4:1–5; తీతు 1:12–16; 2:1). అబద్ధ బోధకులకు వ్యతిరేకమైన హెచ్చరికలు 2 పేతురు 2:1–3; 1 యోహాను 4:1–3; 2 యోహాను 7–11ల్లో ఉన్నాయి. సిద్ధాంతంతో పనిలేదు అనేవాడు క్రొత్త నిబంధనను చదువకపోయినవాడైనా అయ్యుండాలి, లేదా దాన్ని నమ్మనివాడైనా అయ్యుండాలి!

ఆరోగ్యకరమైన బోధ అత్యవసరమైయున్నందున, సత్యాన్ని ఎత్తిపట్టేవారుగా సంఘ నాయకులు ఉండడం ప్రాముఖ్యం. "తాను హితబోధ విషయమై జనులను హెచ్చరించుట కును, ఎదురాడువారి మాట ఖండించుటకును శక్తిగలవాడనగునట్లు, ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టువాడునై యుండవలెను" అని పౌలు తీతు 1:9లో పెద్దలను గూర్చి తెలియజేశాడు.

అబద్ధ బోధనుండియు, అబద్ధ బోధకులనుండియు సంఘాన్ని కాపాడడం పెద్దలయొక్క ప్రధానమైన పనిగా భావింపబడుతోంది (అపొ. 20:28–31). తీతు 1:9–11 ప్రకారం, పెద్దలయొక్క పని కనీసం నాల్గు బాధ్యతలను నెరవేర్చువారైయుండాలి. (1) *సత్యము, దోషము అనేవాటి మధ్య వ్యాత్యాసాన్ని వివేచింపగలుగునంతగా సత్యాన్ని ఎరిగి యుండాలి.* "ఉపదేశమునను సరించి నమ్మదగిన బోధను" వారు గట్టిగా చేపట్టు వారైయుండాలి (9 వ.). (2) *వారు పరిచర్యచేసే స్థానిక సంఘంలో సత్యాన్ని బోధించాలి, సత్యమే బోధింపబడేలా చూడాలి.* పెద్దలు "హితబోధ విషయమై జనులను హెచ్చరించు" – వారై యుండాలి (9 వ.), (3) *అబద్ధ బోధను, అబద్ధబోధకులను వారు ఖండించువారై యుండాలి.* సత్యాన్ని "ఎదురాడే వారి మాట" ఖండించే శక్తిగలవారై పెద్దలు ఉండాలని 9వ వచనం అంటుంది. (4) *అబద్ధ బోధనుండి అబద్ధ బోధకులనుండి మందను కాపాడు.* "వదరబోతులు, మోసపుచ్చువారునైయున్న వారి నొళ్లు మూయించాలి" అని 10, 11 వచనాలలో పౌలు వివరించాడు.

## సత్యాన్ని బోధిస్తూ ఉండు

అరోగ్యకరమైన బోధ ప్రాముఖ్యమైనందున, మానక ఉపదేశించడం గొప్ప అవసరతయై యుంది. "సిద్ధాంత" సంబంధమైన బోధలు ఎప్పుడూ చేయకపోయినట్లయితే, స్థానిక సంఘం అబద్ధ బోధకులచే ప్రభావితం చేయబడవచ్చు. ఏ సమయంలోనైనా మత భ్రష్టత్వానికి ఒక తరమంత దూరములో ఉన్న సంగతిని మనం జ్ఞాపకం ఉంచుకోవాలి!

## అభిప్రాయపు పరిధిలో స్వతంత్రంగా వదలివేయ్

సిద్ధాంతానికి సంబంధించిన విషయాలనుండి అభిప్రాయానికి సంబంధించిన విషయా లను సంఘనాయకులు వేరుచేయడం ప్రాముఖ్యం. అభిప్రాయాలకు సంబంధించిన పరిధిలో సభ్యులు తమకు నచ్చినదాన్ని నమ్మే స్వాతంత్ర్యానికి వారిని వదలాలి.

"విశ్వాసానికి" సంబంధించిన విషయాలు, "అభిప్రాయానికి" సంబంధించిన విషయా

లనడంలో మన భావమేమి? పునరుత్థరణ ఉద్యమంలో చెప్పబడిన సంగతుల్లో ఈ వ్యత్యాసము గుర్తించబడింది "విశ్వాసానికి" సంబంధించిన విషయంలో, ఏకత్వము; "అభిప్రాయాల" విషయంలో, స్వాతంత్ర్యం; మిగిలిన వాటిన్నిటిలో ప్రేమ కలిగియుండాలి. విశ్వాసానికి సంబంధించినవి క్రొత్త నిబంధన క్రైస్తవ్యానికి చెందిన సర్వకాలిక సూత్రాలు, ఆ అత్యవసరమైన విషయాలు కాలాన్ని బట్టి మారవు, గనుక క్రొత్త నిబంధన సంఘం నాటబడే సమయంలో అవి తప్పక బోధింపబడవలసిందే. మొదటి శతాబ్దపు క్రైస్తవ్యం యొక్క ఆచరణకు అవసరం లేని వాటిని గూర్చిన ప్రశ్నలను – గట్టిగా పట్టుకొని ఊగిసలాడుతూ ఉంటారు.

క్రొత్త నిబంధనలో ప్రాముఖ్యమైనని ప్రాముఖ్యము కానివి అనేవాటిని ఒకడు విభజిస్తాడో నిర్వచించతాడో అనేదానికి యిది స్థలం కాదు. అయినా, విషయాలను ఈ రెండు రకాలుగా సాధారణంగా విభాగించవచ్చునని యిక్కడ మనం స్థాపిస్తున్నాం. ఉదాహరణకు, పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం అంటే ముంచడమని, ఆరాధనలో వాయిద్యాలు లేకుండ పాడడం, ప్రభు రాత్రి భోజనం ప్రతి వారం కేవలం వారపు మొదటి దినంలోనే, మొదలైనవి విశ్వాసానికి సంబంధించినవి. మరోవైపు, ప్రభువు దినంలో సంఘం ఎక్కడ, ఎప్పుడు కూడాలి, బాప్తిస్మం ఎక్కడ జరుగుతుంది, మనం ఒకే పాత్రనా లేక అనేక పాత్రలనా (ప్రభురాత్రి భోజనం ద్రాక్షారసం తీసికొనడానికి) ఎలా ఉపయోగించాలి అనే, వగైరా ప్రశ్నలను మనం అందులో ఆలోచించాలి.

ఫలాని విషయం అభిప్రాయ పరిధిలో ఉన్నట్టు సంఘ నాయకులు నిర్ణయించినప్పుడు, అది విశ్వాసానికి సంబంధించినది కానంతవరకు, తమ నమ్మకాలవిషయంలో సభ్యులకు స్వాతంత్ర్యమియ్యాలి, పైగా వేరు అభిప్రాయం కలిగియున్నవారిని సహించవలసినది సభ్యులందరికి ఉపదేశం చేయాలి.

## అబద్ధబోధ విషయమై మెలకువ కలిగియుండాలి

వారు ఎక్కడచూచినా అబద్ధబోధ అబద్ధబోధకులనేలా సంఘ నాయకులు సోదెగాంద్ర కొరకు వేటాడేవారై యుండకూడదు. కాని మరోవైపు, అపొ. 20:28–31లో పౌలు పెద్దలకు యిలాటి హెచ్చరిక యిచ్చియున్నందున, అట్టివారిని "కనిపెట్టి యుండాలని" బైబిలు కోరుతుంది.

> తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులుగా ఉంచెనో ఆ యావత్తుమందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును; వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమవెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలు దేరుదురు. కావున నేను … ప్రతి మనుష్యునికి మానక బుద్ధిచెప్పితినని మీరు జ్ఞాపకము చేసికొని మెలకువగా ఉండుడి…

వారు విన్నప్పుడు అబద్ధమైన అపాయకరమైన ఉపదేశాన్ని గుర్తించేలా పెద్దలు బహు జాగ్రత్తగలవారై యుండడం అవసరమని ఈ పరిస్థితి తెలుపుతోంది. ఇతర స్థలాల్లో సిద్ధాంతపరమైన సమస్యలు ఉన్నవేమో ఎరుగవలసిన బాధ్యత కూడా యిది నాయకులమీద పెడుతుంది. అంతేగాక, సంఘంలో ఎవరు, దేన్ని బోధిస్తున్నారు అనే విషయాన్ని కూడా వారు తప్పక ఎరుగవలసినవారైయుంటారు.

అబద్ధబోధ విషయమై మెలకువ కలిగినట్టయితే అది ప్రత్యక్షమైన వెంటనే గుర్తించి, అది సమస్యగా రూపొందకముందే స్థానిక సంఘ నాయకులు దాన్ని దూరపరచడానికి శ్రద్ధవహించ గలరు. తప్పుగా బోధిస్తున్న ఒకని, అకుల ప్రిస్కిల్లలు ప్రక్కకు తీసికొని పోయి దేవుని మార్గాన్ని మరి పూర్తిగా ఉపదేశించినట్టు, సంఘనాయకులు చేసే వీలుకలుగుతుంది (అపో. 18:26). ఆ మార్గం విఫలమైనట్టయితే, నెమ్మదిగా వారు అతని ఉపదేశాన్ని నిలిపివేసి, అతని పలుకుబడిని పరిమితి చేయవచ్చు. వారు ఏమి చేసినా సరే, పాములవలె వివేకులును పావురములవలె నిష్కపటులునైయుండాలి (మత్తయి 10:16).

## సిద్ధాంతపరమైన సమస్యలను తీర్చుట

సిద్ధాంతపరమైన అనంగీకారాలు వెలుపలికి వస్తాయి. క్రొత్త నిబంధన సంఘంలో అవి తల ఎత్తాయి. ఆది సంఘంలోని స్థానిక కూడికల్లో సిద్ధాంతపరమైన సమస్యలున్నట్టు పత్రికల్లోని దాదాపు ప్రతి పేజీ సాక్ష్యమిస్తుంది. అదేవిధంగా, వాటిని అరికట్టడానికి ఏ చర్యతీసికొన్నా సరే – నేడు సిద్ధాంతపరమైన అనంగీకారాలు తలెత్తుతాయి. ఇందులో కొద్దిపాటి ఆదరణలభిస్తుంది, ఏమంటే సిద్ధాంతమనేది సంఘానికి ఏదో యొక భావనను యిచ్చినంత కాలము, స్థానిక సంఘములోని ప్రజలు ఏదో ఒక విషయంలో భిన్నాభిప్రాయం కలిగియుండే వీలుంటుంది. అదంటే ఏదో యొక భావాన్ని కలిగించనప్పుడు, సిద్ధాంత పరమైన తగవులకు తావుండదు.

సిద్ధాంత సంబంధమైన భిన్నాభిప్రాయాలు బహు ఎక్కువైన కీడును కలిగించగలవు. నాయకులు ఎంతగా ప్రయాసపడినా, సిద్ధాంత విషయంలో సభ్యులు భిన్నాభిప్రాయాలు కలిగి యున్నట్టయితే, మనం ఏమి చేయవలసిన అవసరముందో ఎరుగవలసియుంది.

### విషయం ఎంత తీవ్రమైనదో నిర్ణయించాలి

సహోదరులు భిన్నాభిప్రాయం కలిగియున్న విషయం ఎంత తీవ్రమైనదో నాయకులు తీర్మానించాలి. అందులో ఒక విషయమేమంటే, ఆ ప్రశ్న విశ్వాస పరిధికి చెందిందా లేక అభిప్రాయపు పరిధికి చెందిందా అనే సంగతిని వారు అడుగవలసియుంటుంది. అసమ్మతి యిరుపక్షాలలోని వారి రక్షణను బోధించేదో కాదో కూడా వారు అడుగవలసియుంది. ఉదాహరణకు, సంఘ స్థాపనానంతరం బాప్తిస్మమిచ్చే యోహాను యొక్క బాప్తిస్మం పొందినవారు తిరిగి పొందాలని కొందరు నమ్ముతారు; సంఘ స్థాపనకు ముందు బాప్తిస్మమిచ్చు యోహానుచే బాప్తిస్మం పొందినవారు తిరిగి బాప్తిస్మం పొందనవసరం లేదని మరికొందరు నమ్ముతారు. ఈ సమస్యకు యిరువైపుల నమ్మకమైన సహోదర, సహోదరీలున్నారు. అది ఎలాగున్నా, యిరు పక్షాలవారు దీనివిషయంలో ఏకీభావం కలిగియుంటారు: ఎవరు రైటైనా, ఆ విషయం ఎవరి రక్షణను బోధించదు, లేదా నవీన మానవునికి బాప్తిస్మం అవసరమన్న సత్యాన్ని అది కాదనలేదు. ఇతర అనంగీకారాలనేవి అలాటివే. వారిలో ఎవరిది రైటైనా, అవి చింతించ వలసినంత ప్రాముఖ్యమైనవి కావు; ఎందుకంటే, ఇవి ఒకడు తన ఆత్మను పోగొట్టుకునేలాంటి తీవ్రమైనవి కావు. "ఈ సిద్ధాంతం యొక్క బోధ మరియు ఆచరణ అనేవి జనులను

నాశనానికి  నడిపిస్తాయా?" అనే ప్రశ్నలో ఆ "తీవ్రత" ఉంది.

## పరిస్థితినిబట్టి నడుచుకొనుట

ఆ విషయం యొక్క తీవ్రతను గూర్చి నాయకులు పరిశీలించి చూచిన తరువాత, పరిస్థితిని బట్టి తగినట్టుగా వారు నడుచుకోవాలి. అసమ్మతి అనేది విశ్వాసం యొక్క పరిధిలో ఉందో, లేక అభిప్రాయమనే పరిధిలోనే ఉందో అనే దాన్ని ఆధారము చేసికొని, ఆయా మార్గాల్లో చర్యలు తీసికోవలసి వస్తుంది.

*విశ్వాసము, అభిప్రాయము అనే వాటి మధ్య తేటైన విభజన జరగాలి.* మొదటి శతాబ్దములోని స్థానిక సంఘాలు అలాటి విభజన చేయవలసినవైయున్నాయి. క్రైస్తవులుగా మారాలంటే, అన్యజనులు సున్నతి పొందాలని కొందరు బోధించినప్పుడు, చాలా దీర్ఘంగా చర్చించిన పిమ్మట, యెరూషలేములోని నాయకులు, సంఘం యొక్క ఏకీభావంతో, అట్టి స్థితికి వ్యతిరేకంగా తీర్మానం చేశారు (అపొ. 15:10, 11, 19). రక్షణకు సంబంధించి సున్నతి అవసరమనే భావనను, ప్రతిఘటించవలసివచ్చింది – ఎందుకంటే, అది విశ్వాసానికి సంబంధించినదైయుంది. రక్షణకు సున్నతి అక్కరలేదని పౌలు ఉద్ఘాటించినప్పుడు, ప్రత్యేకించి అది గలతీయ ప్రాంతంలో చెప్పబడింది (గలతీ. 2:3–5; 5:1–6).

*అభిప్రాయాల పరిధిలో అనంగీకారం ఉండవచ్చు,* కొన్ని సార్లు స్థానిక *సంఘంలోని* వ్యక్తులు కొన్ని *విషయాలలో ఏకీ భావంలేకుండ ఉండవచ్చు.* వాస్తవంగా, ఈ బేధాభిప్రాయాలు అవసరంకాని విషయాలలో ఉన్నట్టు వారు ఒప్పుకోరు. (రక్షణ సంకల్పం, సంఘ ఆరాధన, వగైరాల విషయంలో) అంగీకారం, కుదిరియున్నా, అభిప్రాయాల విషయంలో భేదం కనుపరచినప్పుడు ఏమి చేయగలం? ఉదాహరణకు, ప్రభురాత్రి భోజనంలో ఏక పాత్రనేఉపయోగించాలని కొందరు నమ్ముతారు; ఎక్కువ పాత్రలను ఉపయోగించడం అభిప్రాయానికి సంబంధించింది మాత్రమేనని యితరులు నమ్ముతారు.

అలాటి వ్యత్యాసాలు ఉన్నప్పుడు ఏమి చేయగలుగుతాం? అవసరం కాని వాటి విషయంలో సహోదరులు భిన్నాభిప్రాయాలు కలిగియుంటే, సంఘనాయకులు ఎలా పనిచేస్తారు. ఆ ప్రశ్నకు దైవప్రేరేపితమైన సమాధానం రోమా14 యిస్తుంది. రోములో స్థానిక సంఘమందు రెండు గుంపులున్నారు. పౌలు ఒక గుంపును "బలహీనులని" (రోమా 14:1, 2), మరొకదానిని "బలవంతులని" పిలిచింది (రోమా 15:1). భోజన పదార్థాలను తినడంలోను దినాలను ఆచరించడంలోను  కొన్ని హద్దులను అంగీకరించారు (రోమా 14:2, 5, 21); వాటిని బలవంతులు నిరాకరించారు. ఆ వ్యత్యాసం విశ్వాసానికి సంబంధించిందని "బలహీనులు" భావించారు; బలవంతులైతే దానిని (క్రైస్తవ) స్వాతంత్ర్యంగా తలంచారు. ఈ సందర్భంలో, వారి గ్రహింపులో "బలవంతులు" రైటే:  ఎందుకంటే భోజనం విషయంలో ఏదియు నిషిద్ధమైనది కాదు (రోమా 14:14; 20 వచనం కూడా చూడు).

అయినా, ఈ సహోదరులు – అంటే, రెండు గుంపులవారు – కలిసి జీవించడం నేర్చుకోవలసియుందని పౌలు తెలిపాడు. ప్రత్యేకించి, వారు ఈ క్రింది విషయాలు నేర్చుకోవలసియుంది:[1]

(1) పరస్పర అంగీకారం, ప్రతిగుంపూ మరొకదానిని అంగీకరించవలసిన అవసర

ముంది. "తినువాడు తినని వానిని తృణీకరింపకూడదు." బలహీనులు, తీర్పు తీర్చకుండగనే బలవంతులను అంగీకరించాలి: "తిననివాడు తినువానికి తీర్పుతీర్చ కూడదు." ఏలయనగా దేవుడు అతనిని చేర్చుకొనెను." (రోమా 14:3; 10 వచనం కూడా చూడు).

(2) వ్యక్తిగతమైన సహింపు. తమ సహోదరులకొరకు తమకున్న స్వాతంత్ర్యాన్ని వదులుకోవలసిందిగా బలవంతులు తెలుపబడ్డారు సహోదరునికి అడ్డమైనను ఆటంకమైనను కలుగజేయకుందుమని బలవంతులు భావించాలి (రోమా 14:13; 15, 20–21 వచనాలను కూడా చూడు). తొట్రిల్లేలా సహోదరుని చేయవద్దు అంటే, సహోదరుని కలవరపరచవద్దని కాదు; కాని, అతని పాపం చేసేలా చేయవద్దని, అతని ఆత్మను అపాయంలో ఉంచవద్దని దాని భావం.

ఈ విషయంలో బలవంతులు రైటు, అయినప్పటికిని, ఈ వితర్కంలో "రైటు" గా ఉన్నవారు, తప్పుగా ఉన్న వారికే గెలుపు యిమ్మని కోరబడ్డారు. ఎందుకు? వారు బలవంతులై యున్నందువలననే కాబోలు. క్రైస్తవ్యం యొక్క త్యాగపూరితమైన తత్వాన్ని వారు బాగుగా అర్థం చేసికొనియుండవచ్చు. గనుక పౌలు యిలా అన్నాడు: "బలవంతులమైన మనము బలహీనుల దౌర్బల్యములను భరించుటకు బద్ధులమై యున్నాము. తన పొరుగు వానికి క్షేమాభివృద్ధి కలుగునట్లు మనలో ప్రతివాడును మేలైనదానియందు అతనిని సంతోషపరచవలెను. క్రీస్తు కూడా తన్ను తాను సంతోషపరచుకొనలేదుగాని ..." (రోమా15:1–3). క్రైస్తవులకు ఈలాటి స్వభావము న్నట్టయితే సిద్ధాంతపరమైన వ్యత్యాసాలు అన్ని వెంటనే పరిష్కరింప బడవచ్చు!

(3) పరస్పర క్షేమాభివృద్ధి, "దేవుని రాజ్యము భోజనము పానముకాదుగాని నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునైయున్న"దని సంఘము గుర్తించాలి. ప్రతి క్రైస్తవుడును "సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధియు కలుగజేయువాటినే ఆసక్తితో అనుసరించాలి" (రోమా 14:17, 19).

(4) అంతరంగపు అంగీకారం, దేవుని చిత్తాన్ని తన గ్రహింపుతో ప్రతి సభ్యుడును సమ్మతిపడాలి. "అనుమానించువాడు తినిన యెడల విశ్వాసము లేకుండతినును, గనుక దోషియని తీర్పునొందును. విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము" (రోమా 14:23). గనుక, ఒకడు తన మనస్సాక్షికి విరోధముగా వెళ్లినట్లయితే, తాను చేసింది స్వత సిద్ధంగా రైటైయున్నా, అతడు పాపము చేసినవాడగును.

సిద్ధాంతపరమైన అనంగీకారాలు స్థానిక సంఘంలో అభిప్రాయాలకు సంబంధించి నవై యున్నట్టయితే, రోమా 14 యొక్క పంథాను అనుసరించాలి.

అనంగీకారాలు విశ్వాస పరిధికి చెందినవై యుండవచ్చు. సిద్ధాంతపరమైన సంగతులు, నిజంగా విశ్వాసానికి సంబంధించినవని నాయకులు నిర్ణయించినట్లయితే, జనులు నశించిపోవడానికి అని హేతువు కావచ్చు – అలాటప్పుడు వారు ఏమి చేయగలరు?

మొదటిగా, అబద్ధబోధ చేసే ఎవనినైనా నాయకులు దిద్దవలసినవారై యుంటారు. అదికూడా వారు ప్రేమమార్గంలోనే చేయవలసి యుంటారు. వ్యంగ్యసంభాషణ విషయంలో క్రైస్తవులు దోషులైయుండే సాకు ఎన్నడు అంగీకరింపబడదు. అలాగే అబద్ధ బోధలతో సంభాషించే టప్పుడు సహితం వ్యక్తిగతంగా తాకడమో, నీచంగా మాట్లాడడమో తగదు. ఎఫెసీ. 4:15

ప్రకారం, క్రైస్తవులు సత్యాన్ని ప్రేమతో మాట్లాడాలి. రెండవ తిమోతి 2:23–26 నాల్గు సూత్రాలను బోధిస్తుంది: (1) సంఘనాయకులు వివాదాలను పెద్దవిగా చేయకూడదు; అసలు కొన్ని విషయాలైతే వివాదించడానికి కూడా తగినవి కావు. (2) తమ్మును ఎదిరించే వారిని దిద్దడం సత్యం పక్షంనిలిచేవారు చేయవలసిన అవసరం కొన్ని సార్లు ఉంటుంది. (3) ఈ దిద్దుబాటనేది "సాత్వికంతో" చేయాలి. (4) దిద్దుబాటు యొక్క ఉద్దేశం వాదాలను గెలవడం కాదు, ఒకని అణచడంకాదు, లేక తన వ్యక్తిత్వాన్ని హెచ్చించుకొనడం కాదు, కాని అలా దిద్దబడ్డవాని ఆత్మను రక్షించడమైయుండాలి.

రెండవది, సాధ్యమైనంతవరకు, అతడు తన దోషాన్ని విడిచిపెట్టేవరకు, అబద్ధబోధకుని యొక్కసందేశాన్ని వ్యాపింపనియ్యకుండచేయాలి.

మూడవది, చెప్పబడుతూ ఉన్న తప్పుడు ఉద్దేశాలను దిద్దడం, అలాటి బోధను వ్యతిరేకించడం (అది యిప్పుడు చేయబడుతున్నదైనా గతంలో చేసిందైనా) వారి బాధ్యత యైయుంది.

నాల్గవది, అబద్ధబోధకుడు బహిరంగంగా పాపం చేసినట్టు వారు తీర్పుతీర్చినట్టయితే, అతడు మారుమనస్సు పొందడానికి నిరాకరించియు స్థానిక సంఘంలో సభ్యుడుగా నిలిచియున్నట్టయితే, అతనికి విరోధంగా వారు క్రమశిక్షణా చర్యను తీసికోవలసి వస్తుంది. అతడు మారుమనస్సు పొందకనే కొనసాగింప కోరినట్టయితే, ఆ క్రమశిక్షణా చర్య అతన్ని సహవాస భహిష్కరణ చేసేదిగా మారాలి. అయినా, నాయకులు ఈ చర్యను తీసికోగోరినట్టయితే, "సంఘంలోనుండి అతన్ని నెట్టి వేయాలనే" ఉద్దేశంతో ఆ క్రమశిక్షణా చర్య జరుగకుండేలా జాగ్రత్తపడాలి. క్రమశిక్షణా చర్య విధింపబడిన వ్యకిని స్థానిక సంఘం శత్రువులా భావించకూడదు, సరిగదా, సహోదరునిగా అతని భావించి హెచ్చరించాలి (2 థెస్స. 3:15). సువార్తికినితో గాని, ెఎద్దలతో అనంగీకారం తెలిపినందుకు ఒకడు క్రమశిక్షణకు గురిచేయబడ కూడదు; స్థానిక నాయకులతో అతడు ఏకీభవించాడా లేదా అనే దానిమీద కాక, బైబిలుతో అతని ఉపదేశము అంగీకరిస్తుందా లేదా? అనేదాని మీద ఆధారపడి ఉండాలి. పైగా క్రమశిక్షణ అనేది లేఖనాను సారంగాను ప్రేమ పూర్వకంగాను ఉండేలా నాయకులు శ్రద్ధవహించాలి.

అయినా, అతి ప్రాముఖ్యమైన అవసరమేమంటే, ఏది ఏమైనాసరే, సమస్య అత్యవసరమైన విషయాలకు సంబంధించినదై యున్నట్టయితే, సంఘ నాయకులు సత్యం పక్షంగా నిలిచినవారై యుండాలి.

## ముగింపు

పెద్దలు ఎంత ఎక్కువగా ప్రయాసపడినా, "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ (విశ్వాసము) నుండి" స్థానిక సంఘమంతా కూడా తిరిగి పోవచ్చు (యూదా 3). అప్పుడు పెద్దలు ఏమి చేయాలి? వారు జ్ఞానయుక్తంగా మసలుకోగలరు, మసలుకోవాలి. అదే సమయంలో, లేఖనవిరుద్ధమైన, చట్టవిరుద్ధమైన, నైతికవిరుద్ధమైన ఏ పనిని చేయకుండేలా వారు తీర్మానించుకోవాలి. అన్నిటికి మించి, అబద్ధ బోధకులతో వారు సమ్మతించకూడదు, వారి చేతికి తమ్మును అప్పగించుకొనకూడదు.

రమారమి 20 సం॥ లుగా ఎబిలిన్ క్రిష్టయన్ యూనివర్‌సిటీ ప్రసిడెంట్‌గా పని చేసిన డాన్‌మోరిస్‌ను గూర్చి ఈ క్రింద చెప్పబడిన కథను విన్నాను. అది నిజమని నాకు చెప్పబడింది. క్యాంపస్‌లో ఒక రకమైన వితర్కం రేగింది. అది దేన్ని గురించియో నాకు తెలియదు. నాకు తెలిసిందేమంటే, కథను బట్టి, సత్యానికి, మనస్సాక్షికి డాన్ మోరిస్ అప్పగించు కొన్నంత జరిగింది. ఒక రోజు డాన్‌చర్చిబిల్డింగ్‌లో నిలిచి ఈ రూపంగా చెప్పాడట: "కాలేజీ యొక్క బోర్డు, దాని పరిపాలన, ఉపాధ్యాయబృందము, మిగిలిన పనివారి బృందము, విద్యార్థులు సత్యంకొరకు నిలబడినంతవరకు నేనును నిలుస్తాను. అయితే విద్యార్థులు సత్యాన్ని తిరస్కరించి నట్లయితే, బోర్డు, దాని పరిపాలన, ఉపాధ్యాయ బృందం, మిగిలిన పనివారి బృందం సత్యం కొరకు నిలబడినట్లయితే, నేను వారితో కూడా నిలుస్తాను. అయితే ఉపాధ్యాయ బృందము, మిగిలిన పనివారి బృందము తిరిగి వెళ్లినట్లయితే, బోర్డు, దాని పరిపాలన సత్యంకొరకు నిలిచినంతకాలం నేను వారితో నిలుస్తాను. అయితే దాని పరిపాలన సత్యాన్ని తిరస్కరించి నట్లయితే, కాలేజీ బోర్డు సత్యం కొరకు నిలిచినంత కాలం నేను వారితో నిలుస్తాను. అయితే బోర్డు, మరియు యితరులు సత్యాన్ని తిరస్కరించినట్లయితే, నేను ఒంటరిగా నిలుస్తాను!"

అలాగే, స్థానిక సంఘ నాయకులైన వారు అది అవసరమైనప్పుడు, సత్యం కొరకు వారు ఒంటరిగా నిలువవలసి యుంటుంది.

---

సూచన

[1]See Coy Roper, "How Christians Can Disagree Without the Church Disintegrating," ట్రూత్ ఫర్ టుడే 10 (June 1989): 35-39.